ఆరోగ్య 'ఫల' వ్యాపారం

పండ్ల ధరలు (కిలోకు రూ.లలో)

పర్మి	450	తైవాన్ జామ	100
మెండ్రిన్	350	కివి (5పీసులు)	100
లిచి	400	స్ట్రాబెర్రీ (బాక్సు)	50
సీతాఫలం (బెంగుళూరు)	100	డ్రాగన్(1 పీస్)	80
బ్లాక్‌బ్యూటీ	150	గ్రీన్ ఆపిల్	60









● సిరిసిల్లలో జోరుగా పండ్ల విక్రయం ● చిరు వ్యాపారులకు ఉపాధి ● వెరైటీ పండ్ల అమ్మకాలతో ఉత్సాహంగా కొనుగోళ్లు

సండే స్పెషల్

సిరిసిల్లటౌన్: ఆధునిక కాలంలో ప్రజలు 'పండంటి' ఆరోగ్యాన్ని కోరుతున్నారు. ఇందుకోసం మార్కెట్‌లో అన్నిరకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. అన్ని కాలాల్లో లభించే వెరైటీ ఫ్రూట్స్ స్థానికంగా లభ్యమవుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి తీసుకువస్తున్న కొత్తరకం ఫలాలను చిరు వ్యాపారులు విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. మార్కెట్‌లో విరివిగా దొరుకుతున్న తాజా పండ్లపై సండేస్పెషల్ స్టోరీ..

ద్రవ పదార్థాలే మేలు

జంక్‌ఫుడ్ ఆహార అలవాట్లు మార్చుకోవాలి. ముఖ్యంగా ద్రవాలు, పీచు పదార్థాలుండే ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ద్రవ పదార్థాలు ఎక్కువగా ఉండే పండ్లను తీసుకోవడమే మంచిది. వీటిలో నీరసాన్ని తగ్గించే శక్తి ఉంటుంది. అయితే యాంత్రిక జీవనంలో ప్రజలు సీజనల్ పండ్లను ఆహారంగా తీసుకోలేని స్థితిలో ఉన్నారు. ఇలాంటి వారికోసం సిరిసిల్లలో వ్యాపారులు అన్నిరకాల పండ్లు అందుబాటులో ఉంచుతున్నారు. గతంలో అరటి, జామ, సీతాఫలంతో పాటు ప్రాంతీయంగా లభించే పండ్లు మాత్రమే లభించేవి. ఇప్పుడు పట్టణంలో అన్నికాలాల్లో వెరైటీ పండ్లు లభిస్తున్నాయి.

చిరు వ్యాపారులకు ఉపాధి

పండ్ల విక్రయాలతో సిరిసిల్లలోని చిరు వ్యాపారులు నిత్యం ఉపాధి పొందుతున్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, పాతబస్టాండ్, కోర్టు ఏరియా, పెద్దబజార్, గోపాల్‌నగర్, కొత్తబస్టాండ్, ఆఫీస్‌రోడ్‌తో పాటు పలు ప్రాంతాల్లో పండ్ల విక్రయాలు జరుపుతున్నారు. పట్టణంలో దాదాపు నాలుగు వందల మంది చిరువ్యాపారులు పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. తోపుడు బండ్లపై మరో యాభైమంది మొబైల్ వ్యాపారం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి హోల్‌సేల్‌గా పండ్లను తీసుకొచ్చి విక్రయాలు సాగిస్తున్నారు.

పదహారేళ్లుగా విక్రయిస్తున్నా



పదహారేళ్లుగా నేను పండ్ల వ్యాపారం చేస్తున్నా. ఆరోగ్య రీత్యా ప్రజలు మన ప్రాంతంలో పండించని పండ్లు ఎక్కువగా అడుగుతున్నారు. అందుకే మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే అన్ని ఫలాలను తెప్పించి అమ్ముతున్నాం. ఇప్పుడున్న వెరైటీ సంఖ్యలో పండ్లు గతంలో లేవు.

– ఎనగందుల రాజు, పండ్ల వ్యాపారి

కొత్త రకం పండ్లు విక్రయం



ప్రస్తుతం ప్రజలు పండ్లు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. ఎలాంటి రసాయనాలు కలువకుండా పండించినవి, చల్లని వాటిని మాత్రమే తినాలి. కొత్తగా వస్తున్న కివీ, గ్రీన్ ఆపిల్స్ తదితర పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. సిరిసిల్లలో గతంలో కంటే అధికపోషక విలువలు సీజనల్, కొత్త రకాల పండ్లు విక్రయిస్తున్నారు.

– మిద్దె సత్యనారాయణ, నర్మాల

కూల్‌డ్రింక్స్ అమ్మకాలు తగ్గాయి



లోకల్‌గా అన్ని వెరైటీల్లో పండ్లు దొరుకుతున్నాయి. నిరంతరం లభించే లోకల్ పండ్లు కాకుండా మార్కెట్లోకి ఎన్నో రకాల కొత్త రకం పండ్లు వస్తున్నాయి. వాటిని వినియోగదారులు కొనేందుకు ఇష్టపడుతుండగా తయారు చేస్తున్నాం. సీతాఫలం, స్ట్రాబెర్రీ, కివి ఇలా వెరైటీ పండ్ల రసాలతో కూల్‌డ్రింక్స్ అమ్మకాలు తగ్గాయి.

– కంచర్ల రవిగౌడ్, జ్యూస్‌స్టాల్ నిర్వాహకుడు

క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే సత్యంతో మల్లాపూర్ గ్రామస్తులు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని మల్లాపూర్ గ్రామస్తులు శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిశారు. ఎమ్మెల్యేగా సత్యం ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గ్రామస్తులు ఆయనను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ నాయకులు వారాల నర్సిగంతో పాటు, నాయకులు బొల్లం జీవన్‌రెడ్డి, ఆకుల నాగరాజు, ఐల శివరామ్, ఐల మహేశ్, సంపత్ తదితరులున్నారు.

పరామర్శ



వెంకటేశ్వర్‌రావును పరామర్శిస్తున్న తోట ఆగయ్య

ముస్తాబాద్: టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు రాసమడుగు వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సంతోష్‌రావును బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య శనివారం మండలకేంద్రంలో పరామర్శించారు. వెంకటేశ్వర్‌రావు, సంతోష్‌రావు తండ్రి కిషన్‌రావు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సెస్‌లో ముప్పైఏళ్ల పనిచేసిన కిషన్‌రావు ఎన్నో సేవలందించారని గుర్తుచేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, కల్వకుంట్ల గోపాల్‌రావు, నర్సింహారెడ్డి, సర్వర్, లక్ష్మణ్, వేణు, అన్వర్ తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ.. ఇంగ్లిష్ సబ్జెక్టు బోధించేందుకు 55 శాతం ఉత్తీర్ణతతో పీజీ చేసి నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతగల మహిళా అభ్యర్థులు ఈనెల 14న ఉదయం ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.


'కార్తీక' వన భోజనాలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం ఘనంగా కార్తీక వన భోజనాలు నిర్వహించారు. గాయత్రి ఆశ్రమంలో కార్తీక దామోదర కల్యాణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రామాలయ మిత్ర కమిటీ నాయకులు బండి తిరుపతి, తింబరవేణి రాము, గజభీంకార్ రాజన్న, మచ్చ ఆంజనేయులు, రాపెల్లి ఆనందం, బాదం ప్రకాశ్, రవీందర్, శ్యామ్, శ్రీనివాస్, ప్రసాద్, యాదగిరి, రమేశ్, మొగులాజి, ఆంజనేయులు, జయరాంరెడ్డి, దేవదాస్, రాజేశం, రవి, వెంకటేశం, నాంపల్లి, రాజు, నర్సయ్య, చంద్రమౌళి, మహిళలు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ కార్యర్గం



కృష్ణప్రసాద్ గౌడ్, నారాయణ

సిరిసిల్లఎడ్యుకేషన్ : తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని వెంకంపేట ప్రభుత్వ పాఠశాలలో జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం జరగగా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయన్నగారి నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లుగా కటకం రవికుమార్, గద్యాడపు శ్రీనివాస్, రమేశ్, బానోతు వర్జున్, మీస రవి, ఆసాని అనిల్ రెడ్డి, రెంటాల రమణారెడ్డి, గుగులోతు రమేశ్, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇప్పలపల్లి శ్రీలత, పద్మజ, దాసరి శ్రీధర్, కార్యదర్శులుగా శ్వేతా కుమారి దుమాల శైలజ, సుల్తాన్ రాజు, మహేశుని లక్ష్మీనారాయణ, ఒరగంటి భాస్కరాచారి, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సుంకిశీల ప్రభాకర్ రావు, ఎన్నికల పరిశీలకులు అశోకరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష వప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ మాట్లాడారు. ప్రభుత్వం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఎస్ రద్దు, పాత పింఛన్ పునరుద్ధరణ, తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. ఎన్నికల అధికారి శీల ప్రభాకర్‌రావు, రమేశ్, లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, అనిల్‌కు మార్, ఎం. నాగరాజు, బాలకిషన్, రమేశ్, శ్రీనివాస్, వి. భాస్కరాచారి, రాధాకష్ణ, అశోక్ రావు, వెంకటేశ్వరరావు, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు అభినందనలు



మంత్రి శ్రీధర్‌బాబుకు అభినందనలు తెలుపుతున్న హరిభూషణ్, నాయకులు

ఎల్లారెడ్డిపేట: రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మాజీ మావోయిస్టు ఉత్తర తెలంగాణ కార్యదర్శి షమీర్ పాషా ఉరఫ్ హరిభూషణ్ శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, మాజీలు ఆనంద్, లచ్చన్న తదితరులున్నారు.

ఆర్టీసీ బస్సు నడపాలి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రుద్రంగి: కోరుట్ల నుంచి రుద్రంగి, మనాల, గిరిజన తండాల మీదుగా మరిమడ్ల, ఎల్లారెడ్డిపేటకు ఆర్టీసీ బస్సు నడపాలని శనివారం మానాల, గిరిజన తండా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురికి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ తిరుపతి, కొమురయ్య, అనిల్, రఘుపతి, మహేశ్, గణేశ్, నరేశ్, తదితరులున్నారు.

నేడు సమావేశం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి శనివారం తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖల అధ్యక్షులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం



మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని అమలు చేస్తామని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి అన్నారు. మండలకాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనందున రానున్న స్థానిక ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చక్రధర్ రెడ్డి, జిల్లా నాయకులు వైద్య శివప్రసాద్, గడ్డం నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోని), బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, నాయకులు లింగాల గడ్డం మధుకర్ (చోటు), మునిగెల రాజు, చుక్క రాజశేఖర్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే. మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ యాదవ సంక్షేమ సంఘం పట్టణ యువజన అధ్యక్షుడు సలేంద్రి వేణుగోపాల్, యూత్ నాయకులు నీరటి శ్యామ్, రాచర్ల ప్రశాంత్, జెట్టి శ్రావణ్, గుగ్గిళ్ల బాలాజీగౌడ్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి వారిని కేకే మహేందర్ రెడ్డి ఆహ్వానించారు. పార్టీ మైనార్టీసెల్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా కలీం నియమితులయ్యారు. వారిని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ అహ్మద్‌ఖాన్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, తదితరులున్నారు.

వీర్నపల్లి: మండలంలోని రంగంపేట గ్రామానికి చెందిన పంబాల దేవరాజు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. 2005–2011లో ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండలంలో వైస్ ఎంపీపీగా పనిచేశారు.



వీర్నపల్లి : కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తంగళ్లపల్లి : మండలకేంద్రంలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. పలు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సోనియాగాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజన్న ఆలయంలో కోడె మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వేములవాడ అర్బన్ : రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లిస్తున్న నాయకులు



కోనరావుపేటలో స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉచిత ప్రయాణంపై సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఉచిత ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం మహిలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బస్టాండ్‌లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చాన్నారు. ఆరోగ్యశ్రీ ప థకాన్ని రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు లింగంగౌడ్, పసుల కృష్ణ, రాజేందర్, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం..

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం నుంచి కరీంనగర్ వెళ్లే బస్సుల్లో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొంపల్లి రాఘవ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటితో కలిసి ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించడంపై హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మామిడి నరేశ్, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు బాల పోచయ్య, బడుగు లింగం, భాగ్యలక్ష్మి, జ్యోతి, సుజాత, రమేశ్, సంపత్ రెడ్డి, రమేశ్ రెడ్డి, ఎండీ. జమాల్, మల్లయ్య, రవి, నారయణ, రాజేశం, ప్రసాద్, శంకర్, మధు పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ఆలయాల్లో పూజలు

ఎల్లారెడ్డిపేట: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండల యూత్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా జరగగా తొందరగా కోలుకోవాలని, భవిష్యత్తులో తెలంగాణ ప్రజలకు సేవలందించాలన్నారు. మండల యూత్ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్, నాయకులు గణేశ్, అరుణ్, నరేందర్, కిరణ్, రాకేష్, చిన్ను, వినయ్, హైమద్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి ఆలయంలో..

తంగళ్లపల్లి: మాజీ సీఎం, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలకేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, సింగిల్‌విండ్ వైస్ చైర్మన్ వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ కోడి అంతయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పడిగెల రాజు, కందుకూరి రామాగౌడ్, బండి జగన్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, అనిల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట : షిరిడీ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



తంగళ్లపల్లి : పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గడ్డివాములు దగ్ధం

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతు జిల్లెల్ల లక్ష్మారెడ్డి తన పొలం వద్ద గడ్డివాములు నిల్వచేశాడు. శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు నిప్పంటుకుది. వేములవాడలోని ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పివేశారు. సుమారు రూ. 20 వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

హెల్మెట్ ధరించాలి

వేములవాడఅర్బన్: వాహనదారులు హెల్మెట్ ధరించాలని వేములవాడ టౌన్ ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వవద్దని సూచించారు. మద్యంతాగి వాహనాలు నడపవద్దని తెలిపారు. ప్రిన్సిపాల్ సుదేశ్ కుమారి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.